## <u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.08-10-2015 గురువారం మధ్యాహ్నం గం.3.30ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c.,
విజయవాడ, తేది: 05-10-2015. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/211- ది.18-09-2015 శుక్రవారము జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/212- విజయవాడ నగరపాలక సంస్థ రెండవ డివిజన్ నందు గురునానక్ రోడ్డు, రమేష్ హాస్పిటల్ జంక్షన్ నుండి ఆటోనగర్ 60 అడుగుల రోడ్డు వరకు రహదారి విస్తరణ పనులు చేపట్టుచున్నందున, సదరు రహదారికి అనుగుణముగా సెంటర్ డివైడర్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు తగిన చర్యలను చేపట్టవలసినదిగా ఉన్నతాధికారులు ఆదేశించియున్నారు.

ఉన్నతాధికారుల ఆదేశముల ననుసరించి గురునానక్ రోడ్డు, రమేష్ హాస్పిటల్ జంక్షన్ నుండి ఆటోనగర్ 60 అడుగుల రోడ్డు వరకు సెంటర్ డివైడర్ లైటింగ్ ఏర్పాటు చేయుటకు అంచనాలు 2014-2015 ఎస్.ఎస్.ఆర్. రేట్లతో రూ.33,28,000/- అంచనాలు తయారు చేయడమైనది.

సదరు మొత్తమును నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ నుండి ఖర్చు చేయుటకు మరియు టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదము కొరకు స్టాండింగ్ కమిటి వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.E3-143080/15)

3/213- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ కాంప్లెక్స్‌లలో లీజుకు యివ్వబడిన షాపుల లీజు కాలపరిమితి 3, 6 మరియు 9 సంవత్సరములు పూర్తి అయినందున లీజును మరియొక మూడు సంవత్సరములు కాలమునకు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు ఆఫీసు వారిచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదనపై పూర్తి సమాచారముతో ప్రస్తుతము ఉన్న లిస్టులను సరిచేసి తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా ది.18-09-2015న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.189ను చదవడమైనది.

సదరు తీర్మానము ననుసరించి పూర్తి వివరములతో ఈ క్రింది విధముగా సమర్పించడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్, దర్శిపేట వెజిటబుల్ షాపింగ్ కాంప్లెక్స్, కృష్ణలంక షాపింగ్ కాంప్లెక్స్ మరియు ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియమ్ కాంప్లెక్సులలో లీజుకివ్వబడిన షాపుల లీజుకాల పరిమితి 3, 6 మరియు 9 సంవత్సరములు పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సంవత్సరముల లోపున ఉండి గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపులను కేటాయించినందున సదరు షాపుల లీజు రెన్యూవల్ (సరిచేసిన జాబితాలను జతపరచడమైనది)

జి.ఓ.ఆర్.టి.నెం.535 ఎం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి. నెం.791 ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న షాపుల అద్దెపై 33 1/3% అద్దె పెంపుదల చేసి లీజును మరియొక మూడు సంవత్సరములు కాలమునకు పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.
(Rc.N5-127876/2009).

4/214- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ షాపింగ్ కాంప్లెక్స్‌లలో లీజుకు యివ్వబడిన షాపుల లీజు కాలపరిమితి పూర్తి అయినందున లీజును ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% అద్దె పెంపుదల చేసి లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు ఆఫీసు వారిచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదనపై పూర్తి సమాచారముతో ప్రస్తుతము ఉన్న జాబితాలను సరిచేసి తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.190, తేది.18-09-2015ను చదవడమైనది.

సదరు తీర్మానము ననుసరించి పూర్తి వివరములతో ఈ క్రింది విధముగా సమర్పించడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన యమ్.కె.బేగ్ షాపింగ్ కాంప్లెక్సు, మాకినేని బసవపున్నయ్య స్టేడియమ్ కాంప్లెక్స్, మధురానగర్ షాపింగ్ కాంప్లెక్స్, రాజగోపాలచారి మార్కెట్ కాంప్లెక్స్, దమ్మాలపాటి రామారావు కూరగాయల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్, గరిమెళ్ల సత్యనారాయణ షాపింగ్ కాంప్లెక్స్-I, II, శ్రీకృష్ణదేవరాయ షాపింగ్ కాంప్లెక్స్, డా.యన్.టి.ఆర్.షాపింగ్ కాంప్లెక్స్, రాజీవ్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ మరియు గుజ్జుల సరళాదేవి కళ్యాణమండపం స్టాల్స్, వాంబేకాలనీ షాపింగ్ కాంప్లెక్స్‌ల నందలి లీజుకివ్వబడిన కొన్ని షాపుల లీజుకాల పరిమితి పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సంవత్సరముల లోపున ఉండి సదరు షాపులను గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపులను కేటాయించినందున సదరు షాపుల లీజు రెన్యూవల్ (జాబితాలు జతపరచడమైనది) జి.ఓ.ఆర్.టి.నెం.535 ఎం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి.నెం.791 ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న షాపుల అద్దెపై ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% అద్దె పెంపుదల చేసి లీజును పొడిగించుటకు స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N3-138738/2015).

5/215- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ షాపింగ్ కాంప్లెక్స్‌లలో లీజుకు యివ్వబడిన షాపుల లీజు కాలపరిమితి పూర్తి అయినందున లీజును ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% అద్దె పెంపుదల చేసి లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు ఆఫీసు వారిచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదనపై పూర్తి సమాచారముతో ప్రస్తుతము ఉన్న జాబితాలను సరిచేసి తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.191, తేది.18-09-2015ను చదవడమైనది.

సదరు తీర్మానము ననుసరించి పూర్తి వివరములతో ఈ క్రింది విధముగా సమర్పించడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన భవానీ పురం షాపింగ్ కాంప్లెక్స్, పుష్కరం ఘాట్ షాపింగ్ కాంప్లెక్స్, పాత కె.జి.మార్కెటు, న్యూ కె.జి.మార్కెటు, గాంధీజి మినీ క్లాత్ మార్కెటు, హనుమంతరాయ చేపల మార్కెటు మరియు దావాల రాజారావు కూరగాయల మార్కెటుల నందలి లీజుకివ్వబడిన కొన్ని షాపుల లీజుకాల పరిమితి పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సంవత్సరముల లోపు ఉండి సదరు షాపులను గుడ్‌విల్ ఆక్షను ద్వారా షాపులను కేటాయించినందున సదరు షాపుల లీజు రెన్యూవల్ (జాబితాలు జతపరచడమైనది) జి.ఓ.ఆర్.టి.నెం.535 ఎం.ఎ., ది.08-07-1998 మరియు జి.ఓ.ఆర్.టి.నెం.791 ఎం.ఎ., ది.01-07-2002 ననుసరించి ప్రస్తుతమున్న

షాపుల అద్దెపై ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% అద్దె పెంపుదల చేసి లీజును పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N1-138735/2015).

6/216- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మహంతి మార్కెటు, హనుమంతరాయ చేపల మార్కెటుల నందలి చేపల విక్రయ ప్లాట్‌ఫారమ్‌లు లీజుకివ్వబడిన కొన్ని ప్లాట్‌ఫారమ్‌లు లీజుకాల పరిమితి పూర్తి అయినందున లీజును ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% అద్దె పెంపుదల చేసి లీజు పొడిగించు విషయములో నిర్ణయము కొరకు ఆఫీసు వారిచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదనపై పూర్తి సమాచారముతో ప్రస్తుతము ఉన్న జాబితాలను సరిచేసి తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.192, తేది.18-09-2015ను చదవడమైనది.

సదరు తీర్మానము ననుసరించి పూర్తి వివరములతో ఈ క్రింది విధముగా సమర్పించడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన మహంతి మార్కెటు, హనుమంతరాయ చేపల మార్కెటుల నందలి చేపల విక్రయ ప్లాట్‌ఫారమ్‌లు లీజుకివ్వబడిన కొన్ని ప్లాట్‌ఫారమ్‌లు లీజుకాల పరిమితి పూర్తి అయినందున మరియు వారి ప్రస్తుత లీజు 12 సంవత్సరముల లోపు ఉండి సదరు ఫ్లాట్‌ఫారమ్‌లను గుడ్‌విల్ వసూలు చేయకుండా ఫ్లాట్‌ఫారమ్‌లను కేటాయించినందున సదరు ఫ్లాట్‌ఫారమ్‌లు లీజు కాలపరిమితి పూర్తి అయినందున జి.ఓ.యమ్.యస్.నెం.120 ఎం.ఎ., ది.31-03-2011 ననుసరించి సదరు ఫ్లాట్‌ఫారమ్‌ల లీజు రెన్యూవల్ (జాబితాలు జతపరచడమైనది) చేయవలసియున్నది. సదరు ఫ్లాట్‌ఫారమ్‌ల ప్రస్తుతమున్న అద్దెపై ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% అద్దె పెంపుదల చేసి లీజును పొడిగించుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N1-138736/2015).

7/217- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో కొత్తపేట, షేక్‌రాజా సాహెబ్ మునిసిపల్ మెటర్నిటీ హోమ్ నందు మొదటి అంతస్తులోగల హాలు మరియు ఒక గదిని ప్రాజెక్టు డైరెక్టర్, విజయవాడ వారికి లీజుకు యిచ్చు విషయములో ఆఫీసు వారు తీసుకొనిన నిర్ణయముపై ప్రవేశపెట్టబడిన ప్రతిపాదనపై పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా ది.18-09-15న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.193ను చదవడమైనది.

సదరు తీర్మానము ననుసరించి పూర్తి వివరములతో ఈ క్రింది విధముగా సమర్పించడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని డివిజన్ నెం.37 నందు గల కొత్తపేట, షేక్‌రాజా సాహెబ్ మునిసిపల్ మెటర్నిటీ హోమ్ నందు మొదటి అంతస్తులోగల హాలు మరియు ఒక గదిని One Stop Crisis Center ఏర్పాటు చేయు నిమిత్తము లీజుకు యివ్వవలసినదిగా ప్రాజెక్టు డైరెక్టర్, విజయవాడ వారు లేఖ నెం.439/EO/2015, dt.07-08-2015 ద్వారా కోరినారు.

కావున, కొత్తపేట, షేక్‌రాజా సాహెబ్ మునిసిపల్ మెటర్నిటీ హోమ్ నందు మొదటి అంతస్తులోగల హాలు (41 x 50) మరియు ఒక గది (41 x 30) One Stop Crisis Center ఏర్పాటు చేయు నిమిత్తము స్వాధీనము చేసిన తేది నుండి ఒక సంవత్సర కాలమునకు లీజుకు యివ్వడమైనది. ఇందులకు రహదారులు మరియు భవనముల శాఖ వారు నిర్ణయించిన అద్దె విలువ ప్రకారము నెల అద్దె వసూలు చేయబడును. సదరు ఉత్తర్వులను హైదరాబాదు కార్పోరేషన్ చట్టములోని సెక్షన్ 148 (1), 1955 ప్రకారము స్వాధీనము చేసిన తేది నుండి ఒక సంవత్సర కాలమునకు కొత్తపేట, షేక్‌రాజా సాహెబ్ మునిసిపల్ మెటర్నిటీ హోమ్ నందు మొదటి అంతస్తులో గల హాలు మరియు ఒక గది లీజును

కమీషనరు గారు మంజూరు చేయు అవకాశమున్నందున ఆ ప్రకారము ఉత్తర్వులు జారీ చేయబడినందున సదరు విషయమును స్థాయీ సంఘము వారికి తగు సమాచారము నిమిత్తము ఉంచడమైనది.
(ఆర్.సి.యన్.5-109049/2010)

8/218- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో లబ్బీపేట బృందావన్ కాలనీలో గల వినయ్‌కర్ అపార్టుమెంటు నందలి ఫ్లాటులలో ఖాళీగా ఉన్న ఫ్లాట్ నెం.302 మరియు 303 ఫ్లాటులలో ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ యొక్క జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారికి లీజుకు యిచ్చు విషయములో ఆఫీసు వారు తీసుకొనిన నిర్ణయముపై ప్రవేశపెట్టబడిన ప్రతిపాదనపై పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా ది.18-09-2015న గల స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.194ను చదవడమైనది.

సదరు తీర్మానము ననుసరించి పూర్తి వివరములతో ఈ క్రింది విధముగా సమర్పించడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని డివిజన్ నెం.13 నందు గల లబ్బీపేట బృందావన్ కాలనీలో గల వినయ్‌కర్ అపార్టుమెంటు నందలి ఫ్లాటులలో ఖాళీగా ఉన్న ఫ్లాట్ నెం.302 మరియు 303 ఫ్లాటులలో ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ యొక్క జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి కార్యాలయమును ఏర్పాటు చేయుట కొరకు సదరు ఫ్లాటును డిపార్టుమెంటు వారికి యివ్వవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వారి మెమో నెం.12530/SB/215-1 ద్వారా కోరినారు.

కావున, లబ్బీపేట బృందావన్ కాలనీలో గల వినయ్‌కర్ అపార్టుమెంటు ఫ్లాటులలో ఖాళీగా ఉన్న ఫ్లాట్ నెం.302 (3 బెడ్ రూమ్) మరియు 303 (2 బెడ్ రూమ్) ఫ్లాట్స్‌ను ఆంధ్రప్రదేశ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు, సెక్రటేరియట్ వారికి జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి కార్యాలయము ఏర్పాటు చేయుట కొరకు ది.24-08-2015 నుండి ది.23-08-2016 వరకు ఒక సంవత్సర కాలమునకు లీజుకు యివ్వడమైనది. ఇందులకుగాను రహదారులు మరియు భవనముల శాఖ వారు నిర్ణయించిన అద్దె రేటుల ప్రకారము పైన తెలియజేయబడిన ఫ్లాటులకు సదరు డిపార్టుమెంటు వారి నుండి నెల అద్దె వసూలు చేయబడును. సదరు ఉత్తర్వులను హైదరాబాదు కార్పోరేషన్ చట్టములోని సెక్షన్ 148 (1), 1955 ప్రకారము ఒక సంవత్సర కాలమునకు పైన తెలియజేయబడిన ఫ్లాటు నెం.302 మరియు 303 లీజును కమీషనరు గారు మంజూరు చేయు అవకాశమున్నందున ఆ ప్రకారము ఉత్తర్వులు జారీ చేయబడినందున సదరు విషయమును స్థాయీ సంఘము వారికి తగు సమాచారము నిమిత్తము ఉంచడమైనది.
(ఆర్.సి.యన్5-44842/2005)

9/219- నగరపాలక సంస్థ 13వ డివిజన్‌లో లబ్బీపేట, బృందావన్ కాలనీలో గల బృందావన్ ఫ్లాటులలో నగరపాలక సంస్థకి చెందిన 15 ఫ్లాట్స్‌ను విజయవాడను రాష్ట్ర రాజధానిగా ప్రకటించిన నేపధ్యములో వివిధ శాఖలకు చెందిన అధిపతులకు నెల అద్దె చెల్లించు పద్ధతిపై లీజుకు ఇచ్చు నిమిత్తం సదరు ఫ్లాట్సును రిజర్వులో ఉంచడమైనది. సదరు ఫ్లాటులలో 3 బెడ్ రూం ఫ్లాటుకు రూ.15,000/- మరియు 2 బెడ్ రూం ఫ్లాటుకు రూ.12,000/-లు చొప్పున కమిటీ వారు నెల అద్దె నిర్ణయించుట జరిగినది.

సదరు 15 ఫ్లాటులలో 5 ఫ్లాటులను ఈ దిగువ తెలిపిన వివిధ శాఖలకు చెందిన అధిపతులకు నెల అద్దె చెల్లించు పద్ధతిపై లీజుకు ఇచ్చుట జరిగినది.

| వరుస నెం. | ఫ్లాటు నెం. | లీజుదారుని పేరు | స్వాధీనము చేసిన తేది. |
|---|---|---|---|
| 1 | 201<br>3 Bed room | శ్రీ జి.ఏ. సూర్యనారాయణ, సెక్రటరి<br>A P C R D A కమీషనరు | 17-03-2015 |
| 2 | 204<br>3 Bed room | కుమారి. జి. శ్రీజన<br>అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ | 15-04-2015 |
| 3 | 305<br>3 Bed room | శ్రీ పి. శ్రీధర్, ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజి,<br>A P C R D A | 29-04-2015 |
| 4 | 101<br>3 Bed room | శ్రీ జె.వి.వి.సత్యానారాయణ మూర్తి,<br>3వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ | 15-06-2015 |
| 5 | 601<br>3 Bed room | సెక్రటరీ,<br>బోర్డు ఆఫ్ ఇంటర్‌మీడియట్ | 01-07-2015 |

కావున, లబ్బీ పేట, బృందావన్ కాలనీలో గల బృందావన్ ఫ్లాటులలో నగరపాలక సంస్థ వాటాకు చెందిన 15 ఫ్లాటులలో పైన తెలిపిన వారికి 5 ఫ్లాట్సును కేటాయించడమైనది. సదరు ఫ్లాట్సుకు ఆఫీసు వారు నిర్ణయించిన నెల అద్దె లేదా సదరు వివిధ శాఖలకు చెందిన అధిపతుల H.R.A. ను పరిగణనలోనికి తీసుకొని ఏది తక్కువ అయితే దానిని నెల అద్దెగా నిర్ణయించుటకు గాను ప్రియాంబులు తయారు చేసి స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.

ది.30-07-2015న జరిగిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.128 నందు 3 బెడ్ రూం ఫ్లాటుకు రూ.15,000/- మరియు 2 బెడ్ రూం ఫ్లాటుకు రూ.12,000/-లు చొప్పున నెల అద్దె నిర్ణయించుచూ తీర్మానము చేసినారు. ఆ విధముగా పై పట్టికలో తెలిపిన 5 ఫ్లాటుల లీజుదారులకు ఉత్తర్వులు జారీచేయడమైనది.

సదరు ఉత్తర్వులు ననుసరించి 3వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్, విజయవాడ వారు లబ్బీపేట, బృందావన్ కాలనీలోగల వినయ్‌కర్ అపార్టుమెంటు ఫ్లాటులలో 3 బెడ్ రూమ్ ఫ్లాటు నెం.101ను ఆఫీసు వారు నివాసము నిమిత్తము కేటాయించినారనియూ, నెలకు అద్దె రూ.15,000/-లు చెల్లించుట భారమగుననియూ, కావున వారి H.R.A 20%ను (Basic Rs.44,770/-) నెల అద్దెగా చెల్లించుటకు సిద్ధముగా ఉన్నారని తెలియజేసినారు.

స్థాయీ సంఘము వారి తీర్మానము నందు 3 బెడ్ రూం ఫ్లాటుకు రూ.15,000/- మరియు 2 బెడ్ రూం ఫ్లాటుకు రూ.12,000/-లు చొప్పున నెలఅద్దె నిర్ణయించుచూ తీర్మానము చేసినందున పైన తెలిపిన 5 ఫ్లాట్సుకు ఆఫీసు వారు నిర్ణయించిన నెల అద్దె లేదా సదరు వివిధ శాఖలకు చెందిన అధిపతుల H.R.A.ను పరిగణనలోనికి తీసుకొని ఏది తక్కువ అయితే దానిని మాత్రమే నెల అద్దెగా నిర్ణయించుటకుగాను పునఃపరిశీలన కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-141784/2015)

10/220- విజయవాడ నగరపాలక సంస్థ కార్పోరేటర్ డివిజన్ నెం.56రులో గల వాంబే కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ నందు ఖాళీ షాపు నెం.1, 3, 4, 5, 6 మరియు 9రులకు ది.01-09-2015న గల టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ది.02-09-2015న ఈనాడు సిటీ ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.11-09-2015న టెండరు-కం-బహిరంగ వేలమును నిర్వహించడమైనది. షాపు నెం.3, 4, 5, 6లకు టెండర్లు దాఖలు చేయలేదు. షాపు నెం.1 మరియు9రులకు సదరు టెండర్లు దాఖలు చేసినారు. వాటి వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలియజేయబడినవి.

<u>వాంబేకాలనీ షాపింగ్ కాంప్లెక్స్:</u>

| షాపు నెం. | షాపు విస్తీర్ణము చ.అ. లలో | నెలసరి అద్దె రూ. | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్ రూ. | సీల్డు టెండరులో ఆఫరు చేసిన గుడ్‌విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 120 | 2500 | సిహెచ్.వెంకటేశ్వరావు | 72,000 | 81,000 | 81,500 | 18,000 |
| 9 | 120 | 2500 | పెరూరి ప్రమీలరాణి | 72,000 | 73,000 | 73,500 | 18,000 |

పై పట్టిక నందు షాపు నెం.1 మరియు 9లకు నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు షాపు నెం.1నకు **శ్రీసిహెచ్.వెంకటేశ్వరరావు గారు** హెచ్చు మొత్తము గుడ్ విల్ అనగా **రూ.81,500/-లు** ఆఫరు చేసియున్నారు. 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌గా తీసుకొని సదరు షాపునకు నెలకు రూ.2,500/-లు అద్దె చెల్లించు పద్ధతిపై 3 సంవత్సరములకుగాను లీజు కేటాయించవచ్చును.

పై పట్టిక నందు షాపు నెం.9నకు నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు **శ్రీమతి పెరూరి ప్రమీలరాణి గారు** హెచ్చు మొత్తము గుడ్ విల్ అనగా **రూ.73,500/-లు** ఆఫరు చేసియున్నారు. 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌గా తీసుకొని సదరు షాపునకు నెలకు రూ.2,500/-లు అద్దె చెల్లించు పద్ధతిపై 3 సంవత్సరములకుగాను లీజు కేటాయించవచ్చును.

వాంబే కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ నందు షాపు నెం.1 మరియు 9ర్లు గల షాపులకు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్‌విల్‌నకు హెచ్చు మొత్తము ఆఫరు చేసిన వారి టెండర్లును ఆమోదించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్‌సి.యన్3-145503 / 2015)

11/221- డైరెక్టరు ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు, వారి యొక్క ఉత్తర్వులు నెం.1060/2014/M3-2-11, ది.15-05-2015 ద్వారా, అప్రెంటిస్ యాక్టు 1961 ననుసరించి డిప్లొమ అప్రెంటిస్‌లను నియామకము చేసి విజయవాడ నగరపాలక సంస్థకు 1. కుమారి సి.హెచ్.శిరీష, 2. శ్రీ పి.చంద్రశేఖర్, 3. శ్రీ వి.వి.సాయి బసవ కుమార్ మరియు 4. శ్రీ పి.ఉమా చంద్రశేఖర్ లను కేటాయించినారు.

సదరు డిప్లొమో అప్రెంటీస్‌లకు ఒక్కొక్కరికి స్టైఫండు నిమిత్తముగా నెలకు రూ.9,460/-లు చెల్లించవలయునని మరియు వారి అప్రెంటీస్ కాలము ఒక సంవత్సరముగా పేర్కొనినారు.

జి.ఓ.ఎం.ఎస్. నెం.66 ఎం.ఏ మరియు అర్బన్ డెవలెప్‌మెంట్ (బి2) డిపార్టుమెంటు, తేది.02-04-2015 ననుసరించి సదరు స్టైఫండును అర్బన్ లోకల్ బాడీ యొక్క జనరల్ ఫండు నుండి చెల్లించవలసియున్నది.

పైన పేర్కొన్న 4 గురు డిప్లమో అప్రెంటీస్‌లకు నెలకు రూ.9,460/- చొప్పున రూ 37,840/- చొప్పున వారికి ఒక సంవత్సర కాలమునకు చెల్లించవలసిన స్టైఫండు రూ.4,54,080/- అని స్థాయి సంఘము వారి ముందు వుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.జి2-124473/2015)

12/222- ఇంజనీర్-ఇన్-ఛీఫ్, పబ్లిక్ హెల్తు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు వారి ఉత్తర్వుల నెం.E1/ 74/2015, తేది.06-05-2015 నందు ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి పబ్లిక్ హెల్తు అండ్ మునిసిపల్ ఇంజనీరింగు డిపార్టుమెంటులో అప్రెంటీస్ యాక్టు, 1961 ననుసరించి గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటీస్‌లను నియమిస్తూ 11 మందిని విజయవాడ నగరపాలక సంస్థకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేసియున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారము గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటీస్‌లకు ప్రతినెలా ఒక్కొక్కరికి రూ.15280/-లు స్టైఫండ్‌గా చెల్లించవలసియున్నది. విజయవాడ నగరపాలక సంస్థకు కేటాయించిన 11 మంది గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటీస్‌లు అందరూ విధులలో చేరి వారి విధులను నిర్వర్తించుచున్నారు.

అందుపై, గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటీస్‌లకు ప్రతినెలా చెల్లించవలసిన స్టైఫండ్‌కు సంబంధించి 2015-16 బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో కేటాయింపులు చేయనందున, వారి స్టైఫండ్ చెల్లింపు నిమిత్తము అగు ఖర్చు సుమారుగా రూ.18,48,880/-లు (నెలకు ఒక్కొక్కరికి రూ.15280/- x 11 మంది x 11 నెలలు = 18,48,880/-లు) 2015 - 16 రివైజుడు బడ్జెట్ ఎస్టిమేట్స్ నందు చూపబడునని సూచించుచూ, సదరు 11 మంది గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటీస్‌లకు ప్రతి నెలా రూ.15280/-ల చొప్పున స్టైఫండ్ చెల్లించుటకుగాను అనుమతి కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.
(Rc.C4-123591/2015)

13/223- విజయవాడ నగరపాలక సంస్థ యందు మొత్తము 14 డిస్పెన్సరీలు ఉన్నవి. వాటిలో 12 ఆయుర్వేదిక్ డిస్పెన్సరీలు మరియు 2 యునాని డిస్పెన్సరీలు ఉన్నవి. 14 డిస్పెన్సరీస్‌నకు ప్రతి సంవత్సరము ప్రతి డిస్పెన్సరీకి రూ.50,000/- విలువ గల మందులు సరఫరా చేయబడుచున్నవి. ప్రస్తుతము 2015-16 బడ్జెట్ నందు మందులు కొనుగోలు నిమిత్తము రూ.5,00,000/- (అక్షరాల ఐదు లక్షలు) మాత్రమే మంజూరు చేయబడినది. 14 డిస్పెన్సరీలకు మందులు కొనుగోలుకు రూ.7,00,000/- (అక్షరాల ఏడు లక్షలు) అవసరమైయున్నవనియూ, 2015-16 బడ్జెట్ నందు రూ.5,00,000/- మాత్రమే చూపబడినందున మందులు కొనుగోలుకు యింకను అవసరమైన రూ.2,00,000/- (అక్షరాల రెండు లక్షలు) రివైజ్డ్ బడ్జెట్ 2015-16 నందు చూపబడునదియు మరియు కావలసిన రూ.2,00,000/- (అక్షరాల రెండు లక్షలు) మంజూరుకు స్థాయీ సంఘం వారి ఆమోదము కోరుచూ వ్రాసిన నోటు చదవటమైనది. (Rc.F1-108133/2011)

14/224- Smt.Gade Adi Lakshmi, CPI (M) Floor Leader, 37th DVN. Corporator గారు అనేక పర్యాయములు Shaik Raja Maternity Hospital లో డ్యూటీ డాక్టర్లను నియమించవలసినదిగా కోరిన మీదట DMHO, Krishna వారికి Woman Assistant Surgeon పోస్టును Shaik Raja

Maternity Hospitalలో ఏర్పాటు చేయుటకు లేఖ వ్రాయుట జరిగినది. కాని యింతవరకు ఎటువంటి సమాధానము వచ్చియుండలేదు.

డి.13.4.2015న Shaik Raja Maternity Hospitalలో ప్రసూతి డాక్టరు (Gynecologist)గా పనిచేయుటకు ఆసక్తి మరియు అర్హత కలిగిన వారు వివరములతో కమీషనరు గారి వద్దకు డి.17.4.2015న "Walk-in-Interview' కొరకు హాజరు కావలసినదిగా ప్రచురణ ద్వారా కోరడం జరిగినది కాని ఎటువంటి అప్లికేషన్స్ వచ్చియుండలేదు.

సదరు హాస్పిటల్ I టౌన్ ఏరియాలో వుండుటవలన సదరు ఏరియాలో వేలాదిగా పేదలు నివసించుచున్నందు వలన వారికి సక్రమముగా వైద్యము చేయుటకు సదరు హాస్పిటల్ అందుబాటులో వున్నది.

Shaik Raja Maternity Hospitalలో Consultantగా పనిచేయుటకు శ్రీమతి డి.శ్రీలక్ష్మిగారు అవకాశము కల్పించవలసినదిగా కోరిన మీదట మరియు వారికి నెలకు జీతము చెల్లింపు విషయమై CMOH గారు జీతము విషయమై తగ్గించుకొనవలసినదిగా కోరుట జరిగినది. అందుపై శ్రీమతి డి.శ్రీలక్ష్మిగారు వారి యొక్క సేవలను పూర్తి స్థాయిలో షేక్ రాజా హాస్పిటల్ నందు అవసరమున్నందున హాస్పిటల్‌నకు వచ్చు రోగులు సంఖ్య కూడ ఎక్కువగానే వున్నందున వారికి జీతమును రూ.50,000/-లు తక్కువ కాకుండా నిర్ణయించవలసినదిగా కోరినారు.

స్టాడింగు కమిటీ తీర్మానము No.17, dt.4.4.2015న Shaik Raja Maternity Hospital లో ప్రసూతి డాక్టరు (Gynecologist)గా కాంట్రాక్టు పద్ధతిపై నియమించుటకు వారికి నెలకు రూ.50,000/-లు చెల్లింపు చేయుటకు స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు ఉంచగా స్థాయి సంఘము వారు జీతము చెల్లింపు విషయముపై Negotiations జరిపి మరల స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు వుంచవలసినదిగా తీర్మానించడమైనది.

కావున శ్రీమతి డి.శ్రీలక్ష్మిగారు Shaik Raja Maternity Hospitalలో Consultantగా పనిచేయు నిమిత్తము వారికి నెలకు జీతము రూ.50,000/-లు చెల్లించు విషయమై స్టాండింగు కమిటీ వారిని కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F1-109049/2010)

15/225- విజయవాడ నగరపాలక సంస్థ, పబ్లిక్ హెల్త్ సెక్షన్‌నందు ప్రస్తుతము 55 మంది కాంట్రాక్టు డ్రైవర్లు మరియు 46 మంది కాంట్రాక్టు క్లీనర్ల యొక్క కాంట్రాక్టు పిరియడ్ డి.30-9-2015తో ముగియుచున్నది. అదనముగా 10 మంది డ్రైవర్లు, 10 క్లీనర్లు అవసరమని CMOH గారు నోటు ద్వారా తెలియపరచినారు. ప్రస్తుతము 65 మంది డ్రైవర్లు (55+10), 56 మంది క్లీనర్లు (46+10) అనగా డి.1-10-2015 నుండి డి.31-10-2015 వరకు ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు పిరియడ్‌ని మరియొక్క నెల పొడిగించవలసినదిగా కోరియున్నారు. అంతేకాక మొత్తము అనగా 65 మంది డ్రైవర్లు (55+10), 56 మంది క్లీనర్లు (46+10) తదుపరి రాబోయే 3 నెలలకు అనగా డి.1-11-2015 నుండి డి.31-1-2016 వరకు నియమించవలసినదిగా కోరియున్నారు.

కావున సదరు సి.యం.ఓ.హెచ్ గారి యు.ఓ.నోటు ప్రకారముగా ప్రస్తుతము జరుగుచున్న కాంట్రాక్టు పిరియడ్‌ను 55 మంది కాంట్రాక్టు డ్రైవర్లు మరియు 46 మంది కాంట్రాక్టు క్లీనర్లకు అదనముగా 10 మంది కాంట్రాక్టు డ్రైవర్లు, 10 మంది క్లీనర్లకు ఒక నెలపాటు కాంట్రాక్టు కాల పరిమితి పొడిగించుటకు అనగా డి.1-10-2015 నుండి డి.31-10-2015 వరకు మరియొక్క 3 నెలలు వీరి సేవలు వినియోగించుటకు రూ.47.31 లక్షల అంచనాలతో తయారు చేయబడినది.

(i) ప్రస్తుతము జరుగుచున్న కాంట్రాక్టు పిరియడ్‌ను 65 మంది (55+10) కాంట్రాక్టు డ్రైవర్లు మరియు 56 మంది (46+10) కాంట్రాక్టు క్లీనర్లకు ఒక నెలపాటు కాంట్రాక్టు కాల పరిమితి పొడిగించుటకు అనగా ది.1-10-2015 నుండి ది.31-10-2015 వరకు.

(ii) 65 మంది (55+10) కాంట్రాక్టు డ్రైవర్లు మరియు 56 మంది (46+10) కాంట్రాక్టు క్లీనర్లకు మరియొక్క 3 నెలలు వీరి సేవలు వినియోగించుటకు అగు అంచనాలు రూ.47.31 లక్షలతో పరిపాలన ఆమోదము కొరకు సదరు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F13-124642/2015)

16/226- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 ఇంజనీరింగు విభాగములో ఎ.ఇ.1 వాటర్ సప్లై మరియు యు.జి.డి. పరిధిలో గల 13 రిజర్వాయర్లు, 6 పంపింగ్ బూస్టర్లు నిర్వహణ మరియు 8 ఎలక్షన్ డివిజన్ పరిధిలోని మంచినీటి పైపు లైన్లు లీకేజీల మరమ్మత్తులు మరియు నీటి సరఫరా నెట్ వర్కు నిర్వహణకు అవసరమైన శాశ్వత సిబ్బంది లేనందున క్రింద తెలియచేయబడిన కాంట్రాక్టు లేబరుతో వాటర్ సప్లై నిర్వహించబడుచున్నది.

| | | | | |
|---|---|---|---|---|
| ఎ.ఇ.1 వాటర్ సప్లై | - | స్కిల్డ్ లేబరు | - | 03 |
| | | అన్ స్కిల్డ్ లేబరు | - | 41 |
| | | మొత్తము | - | 44 |

ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లై ఎగ్రిమెంటు 30-09-2015వ తేదీతో ముగియుచున్నది. కావున, కాంట్రాక్టు లేబరు మొత్తము 44 మందిని, ది.01-10-2015వ తేదీ నుండి 31-03-2016వ తేదీ వరకు అనగా 6 నెలలకు మాన్ పవర్ సప్లయర్ నుండి టెండర్ పద్ధతి ద్వారా తీసుకొనుటకు మరియు వారి జీత భత్యములకు అగు అంచనా ఖర్చు రూ.26,93,000/-లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ 2014-15 బడ్జెట్ నందు వాటర్ సప్లై నిర్వహణకు కేటాయించిన నిధులు రూ.5.00 కోట్ల నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E6-142698/2015)

17/227- జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA/ MC/ 004306/SP/P2/2014-15, తేది.29-1-2015 నందు శ్రీయస్.చెన్నయ్య, రిటైర్డు శానిటరి ఇన్స్పెక్టర్‌నకు ఈ దిగువన తెలిపిన కమ్యూటేషన్ పింఛను లాభములను ఈ క్రింది విధముగా నిర్ణయించి పంపినారు.

1) కమ్యూటెడ్ వాల్యూ రూ.1,36,080/- లు ఒకే మొత్తము గాను

2) కమ్యూటెడ్ వాల్యూ మంజూరు చేయబడి పింఛనుదారుకు చెల్లించిన తేది నుండి గానీ లేదా కమ్యూటెడ్ వాల్యూ నిర్ణయించబడిన తేది నుండి 3 నెలలు దాటిన నాటి నుండి గానీ ఏది ముందైతే అప్పటి నుండి తన పింఛను రూ.4,500/- లు నుండి నెలకు రూ.1800/- లు మినహాయించి మిగిలిన రూ.2700/-లు చెల్లించబడును.

కావున పైన వివరించిన కమ్యూటెడ్ పింఛను లాభములు శ్రీయస్.చెన్నయ్య, రిటైర్డు శానిటరి ఇన్స్పెక్టర్‌నకు మంజూరు చేయుటకు గాను స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.F3-13905/2000)

18/228- ది.30-6-2015న రిటైర్ అయిన శ్రీ ఎ.సింహాచలం, రిటైర్డ్ పి.హెచ్.వర్కరుగారికి ది జిల్లా ఆడిట్ అధికారి స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.SA/MC/004473/SP/P2/2015-16, తేది.25-5-2015 నందు ఈ దిగువన తెలిపిన పదవీ విరమణ పింఛను లాభములను నిర్ణయించి పంపినారు.

1) పదవీ విరమణ పింఛను నెలకు రూ.9015/- చొప్పున ది.1-7-2015 నుండి
2) పదవీ విరమణ పారితోషికము రూ.5,29,238/- ఒకే మొత్తము గాను
3) కుటుంబ పింఛను నెలకు రూ.9015/- చొప్పున మరణించిన తదుపరి 5 సంవత్సరముల వరకు లేదా ది.30-6-2020 వరకు ఆ తదుపరి ది.1-7-2020 నుండి నెలకు రూ.5409/- చొప్పున పింఛను నిబంధనల మేరకు చెల్లించవలయును.

కావున సదరు పింఛను లాభములు శ్రీ ఎ.సింహాచలం, రిటైర్డ్ పి.హెచ్.వర్కరు నకు మంజూరు చేయుటకుగాను స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F3-111833/15)

19/229- ది.06-07-2013వ తేదీన మరణించిన యమ్.విలియం కేరి, వాచ్‌మెన్ భార్య అయిన శ్రీమతి యమ్.కరుణ గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలిపట్నం వారి లేఖ నెం.S.A.No.MC/004528/F.P/P.2/2015-16, తేది.4-9-2015 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పింఛను లాభములను మంజూరు చేయుటకు సిఫార్సు చేసినారు.

1) మరణ పారితోషికమును లేటు యమ్.విలియం కేరి, వాచ్‌మెన్ భార్య అయిన శ్రీమతి యమ్.కరుణ కు రూ.1,20,546/-లు ఒకే మొత్తము గాను,
2) కుటుంబ పింఛను నెలకు రూ.4,100/-లు పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది.03-02-2020 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి తేది:04-02-2020 నుండి నెలకు రూ.3,350/-లు చొప్పున శ్రీమతి యమ్.కరుణ, W/o లేటు యమ్.విలియం కేరి, వాచ్‌మెన్‌కు చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పించను లాభములను శ్రీమతి యమ్.కరుణ, W/o లేటు యమ్.విలియం కేరి, వాచ్‌మెన్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆపీసు సూచన చదవడమైనది.

(Rc.C11-135343/2015)

20/230- ది.17-05-2014వ తేదీన మరణించిన శ్రీ మొండెం జోసఫ్, ఫిట్టర్ కూలీ గారి భార్య అయిన శ్రీమతి మొండెం మేరిమ్మకు జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలిపట్నం వారి లేఖ నెం.S.A.No.MC/004518/F.P/P.2/2015-16, తేది.14-09-2015 నందు ఈ దిగువ తెల్పిన పింఛను లాభములను సిఫార్సు చేసినారు.

1) మరణ పారితోషికమును లేటు మొండెం జోసఫ్, ఫిట్టర్ కూలి వారి భార్య అయిన శ్రీమతి మొండెం మేరిమ్మకు రూ.2,93,768/-లు ఒకే మొత్తము గాను,
2) కుటుంబ పింఛను రూ.7,430/-లు పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల వరకు లేదా ది.30-06-2021 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి తేది:01-07-2021 నుండి రూ.4,458/-లు చొప్పున చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పింఛను లాభములను శ్రీమతి మొండెం మేరిమ్మ, W/o. మొండెం జోసఫ్, ఫిట్టర్ కూలీకు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-120129/2015)

21/231- ది.01-09-2014వ తేదీన మరణించిన టి. ఇస్సాకు, క్లీనర్ వారి భార్య అయిన శ్రీమతి టి.లక్ష్మి గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.S.A.No.MC/004536/F.P/P.2/2015-16, తేది.14-09-2015 నందు ఈ దిగువ తెల్పిన కుటుంబ పింఛను లాభములను మరణించిన టి.ఇస్సాకు, క్లీనర్ వారి కుమార్తెలు అయిన కుమారి టి.బాలజ్యోతికు 2వ భాగమును రూ.56,701/-లు, కుమారి టి.విమోచనకు 3వ భాగమును రూ.56,701/-లు మరియు కుమారుడు అయిన శ్రీ టి.శ్యామ్యూల్ రాజునకు 4వ భాగమును రూ.56,701/-లు మరణ పారితోషికము నుండి చెల్లించుటకు సిఫార్సు చేసినారు.

1) మరణ పారితోషికమును లేటు టి. ఇస్సాకు, క్లీనర్ భార్య అయిన శ్రీమతి టి.లక్ష్మికి 1వ భాగమును రూ.56,701/-లు ఒకే మొత్తముగాను,
2) మరణ పారితోషికమును లేటు టి. ఇస్సాకు, క్లీనర్ వారి కుమార్తెలు అయిన కుమారి టి.బాలజ్యోతికు 2వ భాగమును రూ.56,701/-లు, కుమారి టి.విమోచనకు 3వ భాగమును రూ.56,701/-లు మరియు కుమారుడు అయిన శ్రీ టి.శ్యామ్యూల్ రాజునకు 4వ భాగమును రూ.56,701/-లు ఒకే మొత్తముగాను,
3) కుటుంబ పింఛను రూ.5,930/-లు పింఛనుదారుడు మరణించిన మరుసటి తేదీ నుండి 7 సంవత్సరముల తర్వాత లేదా ది.01-09-2021 వరకు ఏది ముందైతే అంతవరకు, ఆ తదుపరి తేది:02-09-2021 నుండి నెలకు రూ.3,558/-లు చొప్పున శ్రీమతి టి.లక్ష్మి, W/o.లేటు టి.ఇస్సాకు, క్లీనరుకు చెల్లించబడును.

కావున సదరు కుటుంబ పింఛను లాభములను శ్రీమతి టి.లక్ష్మి, W/o.లేటు టి.ఇస్సాకు, క్లీనర్‌కు మంజూరు చేయుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.C11-120129/2015)

22/232- శ్రీ బి.యస్.యస్. కుమార్, సీనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారు తేది: 20-03-2015 గల అర్జీ నందు వారి భార్య శ్రీమతి బి.నాగలక్ష్మినకు సిటీ కేన్సర్ హాస్పిటల్, విజయవాడ నందు ది.24-11-2014 నుండి ది.09-01-2015 వరకు "CA Bladder" ట్రీట్‌మెంటు చేయించుకొనియున్నానని తెలియజేయుచూ, అందు నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.2,52,106-64 పై. లను మెడికల్ రియింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుచూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతోపాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ L.Dis.No.12470(1)/MA-C/2014, dt.07-06-15 నందు శ్రీ బి.యస్.యస్. కుమార్, సీనియర్ అసిస్టెంటు, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.2,00,000/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్.నెం.180 హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.11.5.2006, జి.వో.యం.యస్.నెం.105 హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.09.04.2007 మరియు జి.వో.యం.యస్.నెం.397 హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.14.11.2008 ననుసరించి చెల్లించవచ్చునని సిపార్సు చేసినారు.

కనుక, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారు స్క్రుటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.2,00,000/-లను (రెండు లక్షల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ బి.యస్.యస్. కుమార్, సీనియర్ అసిస్టెంటు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C1-113285/2015).

23/233- శ్రీ కె.వెంకటరమణ, సీనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారి తల్లి శ్రీమతి కె.ప్రసూనాంబ ది.09-03-2014 నుండి ది.26-03-2014 మరియు ది.12-12-2014 నుండి ది.28-01-2015 వరకు "OPG, RVG, Scaling Extraction Root Canal Dental Treatment" ట్రీట్‌మెంటు నిమిత్తము ఇండో అమెరికన్ డెంటల్ హాస్పిటల్, సీతారాంపురం, విజయవాడ నందు ఇన్‌పేషెంటుగా ట్రీట్‌మెంటు చేయించుకున్నారని తెలియపర్చుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.39,900/- + రూ.36,200/- = రూ.76,100/- లను రియింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ L.Dis.No.13142(1)/MA-B/2015, dt.28-06-15 మరియు L.Dis.No.13142(2)/MA-B/2015, dt.28-06-15 నందు శ్రీ కె.వెంకట రమణ, సీనియర్ అసిస్టెంట్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/-లు + రూ.10,000/- = రూ.20,000/-లను ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005, జి.వో.యం.యస్.నెం.180, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.11.5.2006, జి.వో.యం.యస్.నెం.105, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.09.04.2007, జి.వో.యం.యస్.నెం.397, హెచ్.యం. & F.W (K1) డిపార్టుమెంటు, ది.14.11.2008 ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.10,000/-లు + రూ.10,000/- = రూ.20,000/-లను (ఇరువది వేల రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటుగా శ్రీ కె.వెంకట రమణ, సీనియర్ అసిస్టెంటు విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (Rc.C1-114654/2015).

24/234- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.14-09-2015 నుండి ది.19-09-2015తో మరియు ది.21-09-2015 నుండి ది.26-09-2015తో ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది.
(ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96(B2)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీనషర్ (జనరల్) గారికి,
" అందరు అధికారులకు,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

## ది.08-10-2015న జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

25/235- సీనియర్ అసిస్టెంటు పోస్టుల భర్తీ కొరకు 16 మందితో కూడిన జనరల్ ప్యానల్‌ను ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారికి సమర్పించగా స్థాయీ సంఘము తీర్మానము నెం.195, ది.18-09-2015న పూర్తి సమాచారముతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ నందు మొత్తము 42 ఆమోదించబడిన సీనియర్ అసిస్టెంట్ల పోస్టులు కలవని సదరు పోస్టులను జూనియర్ అసిస్టెంట్ / టైపిస్ట్ / జూనియర్ స్టెనోల క్యాడర్ వారికి ప్రమోషన్లు యిచ్చుట ద్వారా భర్తీ చేయవలసియున్నది.

సీనియర్ అసిస్టెంట్ల నుండి సూపరింటెండెంట్లుగా
ప్రమోషన్ యివ్వగా ఏర్పడిన ఖాళీలు = 2

ప్రస్తుతము వున్న మూడు అసిస్టెంటు కమీషనర్లను భర్తీ చేయవలసినదిగా ప్రభుత్వము వారిని కోరినందున మరియు గ్రేడు - 2 మునిసిపల్ కమీషనరు పోస్టుల భర్తీకిగాను ప్రభుత్వము వారికి పంపిన ప్రతిపాదనల దృష్ట్యా సుమారుగా ఈ సంవత్సర కాలములో దాదాపు 5 ఖాళీలు భర్తీ చేయవలసివున్నది.

A.P.Subordinate Services Rule నందలి Rule 10 ననుసరించి పోస్టులు భర్తీచేయునపుడు రాబోవు ఖాళీలు మరియు దీర్ఘకాలిక శెలవులో వున్న ఖాళీలను పరిగణనలోనికి తీసుకొనవచ్చును. అందుపై కొంత అదనముగా చేర్చి 10 మందితో కూడిన ప్యానల్‌ను ఆమోదము కొరకు సమర్పించడమైనది.

| వరుస సం. | పేరు | హోదా | పుట్టిన తేది | జూనియర్ అసిస్టెంట్ / టైపిస్ట్ / జూనియర్ స్టెనో క్యాడర్‌లో చేరిన తేది | సామాజిక వర్గము | విద్యార్హతలు | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | శ్రీ బి.పి. జయచంద్ర | జూనియర్ అసిస్టెంట్ | 16-12-1957 | 26-9-1990 | SC | MA | క్రమశిక్షణా చర్యలలో యింక్రిమెంట్ల నిలుపుదల చేయబడి పనిష్మెంట్ అమలులో ఉన్నందున పదోన్నతికి అర్హత లేదు. |
| 2 | శ్రీమతి ఎన్.లక్ష్మి | టైపిస్టు | 10-9-1957 | 5-5-1992 | OC Kamma | BA | Exempted on crossing 45 years of age |
| 3 | శ్రీమతి పి.అంజని | జూనియర్ అసిస్టెంట్ | 3-6-1974 | 18-6-1992 | OC Kapu | MA | Account Test passed. |
| 4 | శ్రీ ఎ. ప్రసాద రావు | టైపిస్టు | 2-1-1962 | 1-11-1992 | OC Kapu | Interme-diate | Account Test passed. |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
|---|---|---|---|---|---|---|---|
| 5 | శ్రీ ఎమ్. మెహర్‌బాబా | జూనియర్ స్టెనో | 22-7-1964 | 13-5-1993 | OC | BA | Account Test passed. |
| 6. | శ్రీమతి ఎన్.శ్రీలక్ష్మి | జూనియర్ స్టెనో | 09-09-1964 | 13-5-1993 | OC Kamma | BA | Account Test passed. |
| 7 | శ్రీమతి ఎస్.భారతి | జూనియర్ స్టెనో | 10-6-1970 | 12-5-1993 | BC (B) | BA | Account Test passed. |
| 8 | శ్రీ బి.ఎస్. భాస్కర్ | జూనియర్ అసిస్టెంట్ | 5-1-1973 | 8-7-1993 | OC Brahmin | B.Com | Charges pending vide Charge Memo No. Rc.C7-138612/2010, dt.30-06-2012 |
| 9 | శ్రీ పి.మధు సూధనరావు | జూనియర్ అసిస్టెంట్ | 28-10-1967 | 12-08-1993 | OC Kapu | B.Com | Account Test passed. |
| 10 | శ్రీమతి కె.ధనలక్ష్మి | జూనియర్ స్టెనో | 26-7-1965 | 26-8-1993 | OC Chow-dary | BA | Account Test passed. |

G.O.Ms.No.5, ది.04-02-2003 మరియు G.O.Ms.No.2, ది.09-01-2004 ప్రకారము 5 పోస్టులకు మించి వున్న అన్ని ప్రమోషన్ పోస్టుల యందు ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రమోషన్లలో ఆయా క్యాడర్లలో SC, ST అభ్యర్థుల ప్రాతినిధ్యము వరుసగా 15% మరియు 6% లకు తగ్గకుండా నిర్వహించవలసియున్నది. ప్రస్తుతము నగరపాలక సంస్థ నందు 42 మంజూరు అయిన సీనియర్ అసిస్టెంటు పోస్టులు వుండగా కమ్యూనిటీ అడక్వసీ ప్రకారము SC-15%, ST-6% PHC-2% పోస్టులు పూరించవలసినది. కావున SCలు (6.3) అనగా 6గురు STలు (2.52) అనగా 3 పోస్టులు వుండవలసియున్నది. ప్రస్తుతము రోస్టరు పాయింట్ 53 నుండి భర్తీ చేయవలసియున్నది.

ప్రస్తుతము SCల కమ్యూనిటీ అడక్వసీ సరిపోయినది. ST ఇద్దరు మాత్రమే వున్నందున ST క్యాటగిరి నందు 1 పోస్టు adequacy తగ్గియున్నదని, ప్రస్తుతము రోస్టర్ పాయింట్ నెం.53 నుండి ఖాళీల భర్తీ జరుగుచున్నందున రోస్టర్ పాయింట్ నెం.58 ST క్యాటగిరీకి కేటాయించబడినందున 58వ పాయింట్ వచ్చిన తదుపరి adequacy ని పూరించుటకుగాను తగిన ఖాళీలు ఏర్పడిన తదుపరి చర్యలు తీసుకొనవచ్చునని సూచించుచూ మరియు

PH క్యాటగిరి నందు 1 పోస్టు adequacy తగ్గియున్నదని, ప్రస్తుతము రోస్టర్ పాయింట్ నెం.53 నుండి ఖాళీల భర్తీ జరుగుచున్నందున రోస్టర్ పాయింట్ నెం.56 PH క్యాటగిరీకి కేటాయించబడినందున 56వ పాయింట్ వచ్చిన తదుపరి adequacy ని పూరించుటకుగాను తగిన ఖాళీలు ఏర్పడిన తదుపరి చర్యలు తీసుకొనవచ్చునని సూచించుచూ,

పై పేర్కొనిన 10 మందితో కూడిన జాబితాలోని సీరియల్ నెం.1 నందు గల వారికి punishment అమలులో ఉన్నందున మరియు సీరియల్ నెం.8 నందు గల వారికి ఛార్జెస్ పెండింగ్‌లో వున్నందున ప్రమోషన్‌కు అర్హత లేనట్లుగా రిమార్కులనందు చూపుతూ 10 మంది జనరల్ ప్యానల్ ఆమోదము కొరకు మరియు సదరు ఖాళీలను భర్తీ చేయుటకు అనుమతి కోరుచున్న ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.C1-41594/2004)

26/236- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 ఇంజనీరింగు విభాగములో ఎ.ఇ.2 వాటర్ సప్లై మరియు యు.జి.డి. పరిధిలో గల 7 రిజర్వాయర్లు, 6 పంపింగ్ బూష్టర్ల నిర్వహణ మరియు 8 ఎలక్షన్ డివిజన్ పరిధిలోని మంచినీటి పైపు లైన్లు లీకేజీల మరమ్మత్తులు మరియు నీటి సరఫరా నెట్ వర్కు నిర్వహణకు అవసరమైన శాశ్వత సిబ్బంది లేనందున క్రింద తెలియచేయబడిన కాంట్రాక్టు లేబరుతో వాటర్ సప్లై నిర్వహించబడుచున్నది.

| | | | | |
|---|---|---|---|---|
| ఎ.ఇ.2 వాటర్ సప్లై | - | స్కిల్డ్ లేబరు | - | 01 |
| | | అన్ స్కిల్డ్ లేబరు | - | 34 |
| | | మొత్తము | - | 35 |

ప్రస్తుతము ఉన్న కాంట్రాక్టు లేబరు సప్లై ఎగ్రిమెంటు 30-09-2015వ తేదీతో ముగియుచున్నది. కావున, కాంట్రాక్టు లేబరు మొత్తము 35 మందిని, డి.01-10-2015వ తేదీ నుండి 31-03-2016వ తేదీ వరకు అనగా 6 నెలలకు మాన్ పవర్ సప్లయర్ నుండి టెండర్ పద్దతి ద్వారా తీసుకొనుటకు మరియు వారి జీత భత్యములకు అగు అంచనా ఖర్చు రూ.21,46,000/-లకు పరిపాలన మంజూరు చేయుటకు మరియు సదరు వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ 2014-15 బడ్జెట్ నందు వాటర్ సప్లై నిర్వహణకు కేటాయించిన నిధులు రూ.5.00 కోట్ల నుండి చెల్లించుటకు మరియు టెండర్లు పిలుచుటకు అనుమతులు కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.E6-101245/2015)

27/237- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క డి.28-09-2015 నుండి డి.03-10-2015తో ముగియు కాలముకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది.
(ఆర్.సి.ఇ.ఓ.ఎ-నెం.1/96(B2)

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ జి. నాగరాజు, బి.ఏ.,
సెక్రటరీ i/c మరియు
అదనపు కమీషనర్ (జనరల్),
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

వరకు
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్మన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

తేది: 08-10-2015

ఆర్యా / ఆర్యాణి,

విషయము:- సమావేశములు - స్థాయీ సంఘము సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

<<>>

ది.08-10-2015 గురువారము మధ్యాహ్నం గం.3.30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ i/c.

నకలు: డిప్యూటీ మేయరు గారికి.
,, : అందరు అధికారులకు.
,, : కమీషనర్ గారి టేబుల్‌నకు.

**ది.08-10-2015న గురువారం మధ్యాహ్నం గం.3.30 ని.లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | | |
|---|---|---|
| 1/211 | -- | ధృవీకరించడమైనది. |
| 2/212 | -- | ఆమోదించడమైనది. |
| 3/213 నుండి 6/216 వరకు | -- | 33 1/3% అద్దె పెంపునకు అనుమతించుచూ ప్రస్తుతం షాపులలో వున్న లీజుదారుల యొక్క లిస్టు తయారుచేసి 20 రోజులలోపు స్థాయీ సంఘం వారి ముందుంచవలసినదిగాను అలాగే పేరు బదలాయింపు చేయవలసినవారి లిస్టు తయారుచేసి వారి నుండి 30 నెలల అద్దె రూల్స్ ప్రకారం వసూలు చేయుటకు స్థాయీ సంఘం వారి ముందుంచవలసినదిగా తీర్మానించటమైనది. |
| 7/217 | -- | R&B వారి నుండి అద్దె వివరములు సేకరించి అద్దె నిర్ణయించుటకు తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 8/218 | -- | ఆమోదించడమైనది. |
| 9/219 | -- | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |
| 10/220 | -- | ఆమోదించడమైనది. |

| | | |
|---|---|---|
| 11/221 | -- | ఆమోదించడమైనది. |
| 12/222 | -- | ఆమోదించడమైనది. |
| 13/223 | -- | ఆమోదించడమైనది. |
| 14/224 | -- | నెలకు రూ.40,000/- వేతనము చెల్లించుటకు తీర్మానించడమైనది. |
| 15/225 | -- | ఆమోదించడమైనది. |
| 16/226 | -- | ఆమోదించడమైనది. |
| 17/227 నుండి 23/233 వరకు | -- | ఆమోదించడమైనది. |
| 24/234 | -- | రికార్డు చేయడమైనది. |

**అదనపు అంశములపై తీర్మానములు**

| | | |
|---|---|---|
| 25/235 | _ | ప్యానల్ లిస్టు ఆమోదించడమైనది. |
| 26/236 | -- | ఆమోదించడమైనది. |
| 27/237 | -- | రికార్డు చేయడమైనది. |

సం./- జి.నాగరాజు,
సెక్రటరీ i/c. మరియు
అదనపు కమీషనర్ (జనరల్),
నగరపాలక సంస్థ, విజయవాడ.

సం./- కోనేరు శ్రీధర్,
స్థాయీ సంఘ ఛైర్మన్ మరియు మేయరు,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ.

**ఎజెండాలోని 24/234వ అంశమునకు అనుబంధము**:- విజయవాడ నగరపాలక సంస్థ

ది 14-09-2015 నుండి 19-09-2015వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు

| వివరములు | 14-09-2015 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 19-09-2015 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ - | 202007511 | 79659272 | 281666783 | 11767885 | 269898898 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 66753652 | 0 | 66753652 | 0 | 66753652 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10806 | 0 | 10806 | 0 | 10806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హడ్కో | 36347733 | 0 | 36347733 | 0 | 36347733 |
| 2) 13వ ఆర్థిక సంఘము | 373339115 | 0 | 373339115 | 0 | 373339115 |
| **3) ఇతరఫండ్సు** | | | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 2702950 | 0 | 2702950 | 2509910 | 193040 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 120217823 | 0 | 120217823 | 6062333 | 114155490 |
| c) ఎడ్యుకేషన ఫండ్స్ | 33147710 | 0 | 33147710 | 0 | 33147710 |
| d) ఐఎల్‌సియస్‌ఫండ్స్ | 850945 | 0 | 850945 | 0 | 850945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 1588465 | 0 | 1588465 | 0 | 1588465 |
| f) ఎస్‌జెఎస్‌ఆర్‌వై ఫండ్స్ | 29634313 | 0 | 29634313 | 0 | 29634313 |
| g) పావలా వడ్డీ | 10402425 | 0 | 10402425 | 0 | 10402425 |
| h)బాలికా సమృద్ధియోజనా | 67750 | 0 | 67750 | 0 | 67750 |
| i) రాజీవ్ పల్లెబాట | 1579405 | 0 | 1579405 | 0 | 1579405 |
| j) రే | 319927 | 0 | 319927 | 0 | 319927 |
| k) ఎసిడిపి | 7429433 | 0 | 7429433 | 0 | 7429433 |
| l) రోడ్డు గ్రాంట్ | 127672586 | 0 | 127672586 | 6399266 | 121273320 |
| m)స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 81065216 | 0 | 81065216 | 3817858 | 77247358 |

| విజయవాడ నగరపాలక సంస్థ<br>ది 14-09-2015 నుండి 19-09-2015వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు | | | | | |
|---|---|---|---|---|---|
| వివరములు | 14-09-2015 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 19-09-2015 నాటికి అంత్యనిల్వలు |
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| n) లబ్దిదారుల వాటా (జెఎన్ఎన్‌యుఆర్‌యం) | 99864984 | 2580350 | 102445334 | 0 | 102445334 |
| o) జాతీయపట్టణ జీవనోపాది పధకము(NULM) | 247 | 0 | 247 | 0 | 247 |
| p) జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 109508 | 0 | 109508 | 0 | 109508 |
| q) వృద్ధాప్య పింఛనులు | 7361643 | 0 | 7361643 | | 7361643 |
| r) సోలార్ పవర్ ప్యాక్ | 773925 | 0 | 773925 | 0 | 773925 |
| s) ఉడా కాలనీ పనులు | 13275653 | 0 | 13275653 | 0 | 13275653 |
| t) ఇరిగేషన్ ప్రాజెక్టు | 397510452 | 0 | 397510452 | 0 | 397510452 |

| ది.14-09-2015 నుండి ది.19-09-2015 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| జమలు | మొత్తం<br>రూ. |
| పన్నులు | 72516013 |
| ఇతర పన్నులు | 7143259 |
| మొత్తం రూ. | **79659272** |
| | |
| ఖర్చులు | |
| డ్వాక్వా గ్రూపులకు చెల్లింపులు | 27994 |
| ఎడ్యూకేషన్ సెక్షన్ బిల్లు | 25000 |
| సెక్రటరీ సెల్ బిల్లులు | 76846 |
| కాంట్రాక్టు లేబర్ బిల్లులు | 371052 |
| పి.ఆర్.ఓ. సెక్షన్ బిల్లులు | 32097 |
| కాంట్రాక్టరుల వర్కు బిల్లులు | 8121128 |
| స్టేషనరీ బిల్లులు | 356735 |
| వెహికల్ డిపో బిల్లులు | 1564560 |
| ఇంజనీరింగ్ సెక్షన్ సీ బిల్లులు | 33241 |
| ఇన్‌కమ్ ట్యాక్సు చెల్లింపులు | 139743 |
| వ్యాట్ చెల్లింపులు | 458307 |
| లేబర్ సెస్ చెల్లింపులు | 81660 |
| క్వాలిటీ కంట్రోల్ చార్జీలు చెల్లింపులు | 45585 |
| యఫ్.యన్.డి. చెల్లింపులు | 84358 |
| సీనరేజి చెల్లింపులు | 349579 |
| మొత్తం రూ. | **11767885** |

| విజయవాడ నగరపాలక సంస్థ<br>ది 21-09-2015 నుండి 26-09-2015వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు | | | | | |
|---|---|---|---|---|---|
| వివరములు | 21-09-2015 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 26-09-2015 నాటికి అంత్యనిల్వలు |
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ - | 269898898 | 14076921 | 283975819 | 30521188 | 253454631 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 66753652 | 0 | 66753652 | 0 | 66753652 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10806 | 0 | 10806 | 0 | 10806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హడ్కో | 36347733 | 0 | 36347733 | 0 | 36347733 |
| 2) 13వ ఆర్థిక సంఘము | 373339115 | 0 | 373339115 | 0 | 373339115 |
| **3) ఇతరఫండ్సు** | | | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 193040 | 0 | 193040 | 0 | 193040 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 114155490 | 0 | 114155490 | 10760909 | 103394581 |
| c) ఎడ్యుకేషన్ ఫండ్స్ | 33147710 | 0 | 33147710 | 0 | 33147710 |
| d) ఐఎల్‌సియస్ ఫండ్స్ | 850945 | 0 | 850945 | 0 | 850945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 1588465 | 0 | 1588465 | 0 | 1588465 |
| f) ఎస్‌జెఎస్‌ఆర్‌వై ఫండ్స్ | 29634313 | 0 | 29634313 | 0 | 29634313 |
| g) పావలా వడ్డీ | 10402425 | 0 | 10402425 | 0 | 10402425 |
| h)బాలికా సమృద్ధియోజనా | 67750 | 0 | 67750 | 0 | 67750 |
| i) రాజీవ్ పల్లెబాట | 1579405 | 0 | 1579405 | 0 | 1579405 |
| j) రే | 319927 | 0 | 319927 | 0 | 319927 |
| k) ఎసిడిపి | 7429433 | 0 | 7429433 | 0 | 7429433 |
| l) రోడ్డు గ్రాంట్ | 121273320 | 0 | 121273320 | 3758311 | 117515009 |
| m) స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 77247358 | 0 | 77247358 | 2618540 | 74628818 |

| విజయవాడ నగరపాలక సంస్థ<br>ది 21-09-2015 నుండి 26-09-2015వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు | | | | | |
|---|---|---|---|---|---|
| వివరములు | 21-09-2015 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 26-09-2015 నాటికి అంత్యనిల్వలు |
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| n) లబ్ధిదారుల వాటా (జెఎన్ఎన్‌యుఆర్‌యం) | 102445334 | 0 | 102445334 | 0 | 102445334 |
| o) జాతీయపట్టణ జీవనోపాది పథకము(NULM) | 247 | 0 | 247 | 0 | 247 |
| p) జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 109508 | 0 | 109508 | 0 | 109508 |
| q) వృద్ధాప్య ఫింఛనులు | 7361643 | 0 | 7361643 | | 7361643 |
| r) సోలార్ పవర్ ప్యాక్ | 773925 | 0 | 773925 | 0 | 773925 |
| s) ఉడా కాలనీ పనులు | 13275653 | 0 | 13275653 | 0 | 13275653 |
| t) ఇరిగేషన్ ప్రాజెక్టు | 397510452 | 0 | 397510452 | 0 | 397510452 |

| ది.21-09-2015 నుండి ది.26-09-2015 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| జమలు | మొత్తం<br>రూ. |
| పన్నులు | 6497013 |
| ఇతర పన్నులు | 7579908 |
| మొత్తం రూ. | **14076921** |
| | |
| ఖర్చులు | |
| ఉద్యోగుల జీత భత్యములు | 468250 |
| వెహికల్ ఇన్సూరెన్సు చెల్లింపులు | 247930 |
| ఎడ్యుకేషన్ సెక్షన్ బిల్లు | 13460 |
| వెహికల్ డిపో సీ బిల్లులు | 3782262 |
| హార్టీకల్చర్ సెక్షన్ సీ బిల్లులు | 31250 |
| అద్దె వాహనములకు చెల్లింపులు | 213310 |
| కాంట్రాక్టరుల బిల్లులు చెల్లింపులు | 8303751 |
| స్టేషనరీ బిల్లులు | 560356 |
| కాంట్రాక్టు లేబరు | 80262 |
| ఇంజనీరింగ్ సెక్షన్ సీ బిల్లులు | 1096404 |
| ఇన్‌కమ్ ట్యాక్సు చెల్లింపులు | 321223 |
| వ్యాట్ చెల్లింపులు | 660978 |
| లేబర్ సెస్ చెల్లింపులు | 101341 |
| క్వాలిటీ కంట్రోల్ చార్జీలు చెల్లింపులు | 50601 |
| యఫ్.యస్.డి. చెల్లింపులు | 116845 |
| సీనరేజి చెల్లింపులు | 279424 |
| పదవీ విరమణ చేసిన/మరణించిన ఉద్యోగుల<br>ఎ.పి.జి.ఐ.ఎస్.చెల్లింపులు | 155721 |
| టి.ఎ. బిల్లుల చెల్లింపులు | 46285 |
| టెలిఫోన్ బిల్లుల చెల్లింపులు | 354929 |
| హెచ్.యస్.డి.ఆయిల్ చెల్లింపులు | 1301854 |
| పెట్రోల్ బిల్లుల చెల్లింపులు | 310412 |
| హెచ్.టి.సి.సి.బిల్లుల చెల్లింపులు | 12024340 |
| మొత్తం రూ. | 30521188 |

సం./- యం.వి. ప్రసాద్,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ (FAC),
నగరపాలక సంస్థ, విజయవాడ.

**ఎజెండాలోని 27/237వ అంశమునకు అనుబంధము**:- విజయవాడ నగరపాలక సంస్థ

ది 28-09-2015 నుండి 03-10-2015వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు

| వివరములు | 28-09-2015 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 03-10-2015 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| **1) జనరల్ ఫండ్స్** | | | | | |
| a) జనరల్ ఫండ్స్ - | 253454631 | 118733024 | 372187655 | 79513541 | 292674114 |
| b) పి.యఫ్ అక్కౌంటు | 66753652 | 0 | 66753652 | 0 | 66753652 |
| c) ఎస్క్రో అక్కౌంటు - యుబిఐ | 10806 | 0 | 10806 | 0 | 10806 |
| d) ఎస్క్రో అక్కౌంటు - హడ్కో | 36347733 | 0 | 36347733 | 0 | 36347733 |
| 2) 13వ ఆర్థిక సంఘము | 373339115 | 0 | 373339115 | 0 | 373339115 |
| **3) ఇతరఫండ్సు** | | | | | |
| a) జక్కంపూడి లే అవుట్ | 193040 | 0 | 193040 | 0 | 193040 |
| b) జె.యన్.యన్.యు.ఆర్.యం. | 103394581 | 0 | 103394581 | 15351156 | 88043425 |
| c) ఎడ్యుకేషన ఫండ్స్ | 33147710 | 0 | 33147710 | 0 | 33147710 |
| d) ఐఎల్‌సియస్‌ఫండ్స్ | 850945 | 0 | 850945 | 0 | 850945 |
| e) యం.పి.గ్రాంట్ ఫండ్స్ | 1588465 | 0 | 1588465 | 0 | 1588465 |
| f) ఎస్‌జెఎస్‌ఆర్‌వై ఫండ్స్ | 29634313 | 0 | 29634313 | 34000 | 29600313 |
| g) పావలా వడ్డీ | 10402425 | 0 | 10402425 | 0 | 10402425 |
| h)బాలికా సమృదియోజనా | 67750 | 0 | 67750 | 0 | 67750 |
| i) రాజీవ్ పల్లెబాట | 1579405 | 0 | 1579405 | 0 | 1579405 |
| j) రే | 319927 | 0 | 319927 | 0 | 319927 |
| k) ఎసిడిపి | 7429433 | 0 | 7429433 | 0 | 7429433 |
| l) రోడ్లు గ్రాంట్ | 117515009 | 0 | 117515009 | 1557161 | 115957848 |
| m)స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ | 74628818 | 0 | 74628818 | 693370 | 73935448 |

విజయవాడ నగరపాలక సంస్థ

ది 28-09-2015 నుండి 03-10-2015వ తేదితో ముగియు వారాంతపు జమా ఖర్చు వివరములు

| వివరములు | 28-09-2015 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయం | మొత్తం | ఖర్చులు | 03-10-2015 నాటికి అంత్యనిల్వలు |
|---|---|---|---|---|---|
| | (.రూ.) | (రూ..) | (రూ..) | (రూ..) | (రూ..) |
| n) లబ్దిదారుల వాటా (జెఎన్ఎన్‌యుఆర్‌యం) | 102445334 | 0 | 102445334 | 0 | 102445334 |
| o) జాతీయపట్టణ జీవనోపాది పధకము(NULM) | 247 | 0 | 247 | 0 | 247 |
| p) జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 109508 | 0 | 109508 | 0 | 109508 |
| q) వృద్ధాప్య ఫింఛనులు | 7361643 | 0 | 7361643 | 38979 | 7322664 |
| r) సోలార్ పవర్ ప్యాక్ | 773925 | 0 | 773925 | 773925 | 0 |
| s) ఉడా కాలనీ పనులు | 13275653 | 0 | 13275653 | 0 | 13275653 |
| t) ఇరిగేషన్ ప్రాజెక్టు | 397510452 | 0 | 397510452 | 0 | 397510452 |

| ది.28-09-2015 నుండి ది.03-10-2015వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | |
|---|---|
| జమలు | మొత్తం<br>రూ. |
| పన్నులు | 117160782 |
| ఇతర పన్నులు | 1572242 |
| మొత్తం రూ. | **118733024** |
| | |
| ఖర్చులు | |
| ఉద్యోగుల జీత భత్యములు | 59441850 |
| వెహికల్ ట్యాక్సు చెల్లింపులు | 580580 |
| వెహికల్ రిపేర్సు అండ్ స్పేర్ పార్ట్సు | 523095 |
| కాంట్రాక్టరుల బిల్లులు చెలింపులు | 1296008 |
| ఇన్‌కమ్ ట్యాక్సు చెల్లింపులు | 36009 |
| వ్యాట్ చెల్లింపులు | 98975 |
| లెబర్ సెస్ చెల్లింపులు | 13886 |
| క్వాలిటీ కంట్రోల్ చార్జీలు చెల్లింపులు | 8097 |
| యఫ్.యస్.డి. చెల్లింపులు | 69432 |
| యల్.టి.సి.సి.బిల్లుల చెల్లింపులు | 17445609 |
| మొత్తం రూ. | 79513541 |

సం./- యం.వి. ప్రసాద్,
ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్,
నగరపాలక సంస్థ, విజయవాడ.

// నకలు //

సెక్రటరీ (FAC),
నగరపాలక సంస్థ, విజయవాడ.